MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

మంగళవారం 07-04-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ప్రొటోకాల్ ముచ్చట లేదు..
# ఫోన్ చేస్తే రెస్పెక్ట్ లేదు!

- ప్రజా ప్రతినిధులను పట్టించుకోని NDCMS మేనేజర్ మురళి
- ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం సందర్భంగా నో ఇన్ఫర్మేషన్
- NDCMS మేనేజర్ అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు వింటున్నారని ఆరోపణలు
- ప్రొటోకాల్ పాటించడం లేదంటూ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన నల్లగొండ బీఆర్ఎస్ కార్పొరేటర్లు
- విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ

2లో



# బడా కంపెనీలే లక్ష్యంగా..!

- కోట్లు కొల్లగొడుతున్న సైబర్ నేరగాళ్లు
- సీవోల పేరుతో కంపెనీ ఉద్యోగులకు వాట్సాప్ మెసేజ్‌లు
- నగరంలో ఎక్కువవుతున్న మోసాలు
- జాగ్రత్తగా ఉండాలంటున్న సీపీ సజ్జనార్

హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త , మాజీ డీజీపీ మనుమరాలికి సైబర్ నేరగాళ్లు టోకరా ఇచ్చారు. 18 కంపెనీలకు డైరెక్టర్‌గా ఉన్న ఆమె పేరు, ఫొటోతో వాట్సాప్ సందేశం పంపి అకౌంటెంట్‌ను నమ్మించి సైబర్ నేరగాళ్లు రూ.1.20కోట్లు కాజేశారు. తాను ముఖ్యమైన సమావేశంలో ఉన్నానని, తాను చెప్పిన అకౌంట్‌కు డబ్బులు పంపాలంటూ మెసేజ్ చేయడంతో అకౌంటెంట్ ఆ నంబర్‌కు డబ్బులు పంపారు. మరోసారి అదే తరహాలో రావడంతో అతనికి అనుమానం వచ్చి మహిళా వ్యాపారవేత్తను సంప్రదించగా అసలు తాను మెసేజ్ పంపలేదని చెప్పి సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

2లో

# నిబద్ధత గల మార్క్సిస్ట్ యర్రా శ్రీకాంత్
# ఆయన ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

- సిపిఐ ఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఊసరవెల్లి .. పోతినేని సుదర్శన్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు
- శ్రీకాంత్ కార్మిక పక్ష పాతి
- ఎం.సాయిబాబా సిపిఐ ఎం ఆలిండియా కమిటీ సభ్యులు
- నిరంతరం పోరాటయోధుడు
- యర్రా శ్రీకాంత్ నున్న నాగేశ్వరరావు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి.

7లో



# ప్రొటోకాల్ ముచ్చట లేదు.. ఫోన్ చేస్తే రెస్పెక్ట్ లేదు!



**క్రైమ్ మిర్రర్, నల్లగొండ:** ఉమ్మడి నల్లగొండ జిల్లా చీఱజమీా బిజినెస్ మేనేజర్ నాగిళ్ల మురళి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఆరోపించారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు ఏమాత్రం గౌరవం ఇవ్వడం లేదని మండిపడుతున్నారు. కేవలం అధికారపార్టీ నాయకుల అడుగులకు మడుగులు ఒత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులకు కనీస సమాచారం ఇవ్వడం లేదంటున్నారు. ఓడిపోయినా కాంగ్రెస్ పార్టీ నాయకులు అయితే చాలు, వాళ్లు చెప్పినట్లుగానే వింటున్నారని ఆరోపిస్తున్నారు.

**ఇంతకీ అసలు ఏం జరిగిందంటే?**

నల్లగొండ జిల్లా కేంద్రంలోని బత్తాయి మార్కెట్ లో ఎప్పటిలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం 9వ డివిజన్ పరిధిలో ఉంటుంది. ఇక్కడి కార్పొరేటర్ గా బాణావత్ దీప్లా నాయక్ ఉన్నారు. అదే డివిజన్ పరిధిలోని డాన్ బోస్కో కాలేజీ వెనుక మరో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ రెండు కేంద్రాల ప్రారంభం సందర్భంగా స్థానిక కార్పొరేటర్ అయిన బాణావత్ దీప్లా నాయక్ కు సమాచారం ఇవ్వాలి. కానీ, ఆయన ఓడిపోయిన కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థులకు సమాచారం ఇచ్చి, ఎన్నికైన ప్రజా ప్రతినిధులను పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు కారణం అవుతుంది. ఆయన తీరుపై ప్రస్తుత బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు**

అటు చీఱజమీా మేనేజర్ మురళి వ్యవహారంపై 9వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ దీప్లా నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు మారగోని గణేష్, గోపగోని రాజశేఖర్, కుందూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ వజ్జ శ్రీనివాస్ యాదవ్ కలిసి వెళ్లి కలెక్టర్ చంద్రశేఖర్ కు ఫిర్యాదు చేశారు. 9వ డివిజన్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, స్థానిక కార్పొరేటర్ కు సమాచారం ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఎందుకు చెప్పలేదని ఫోన్ చేసి అడిగితే, కార్పొరేటర్ అనే గౌరవం ఇవ్వకుండా దుర్భాషలాడారని కంప్లైట్ చేశారు. తానో ఎస్టి కులానికి చెందిన వ్యక్తిని కావడం వల్లే అడ్డగోలుగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు వింటూ తమకు కనీసం గౌరవం లేకుండా అమర్యాదగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పని చేయించుకుని పలువురుని తొలగించిన వైనం**

అటు బత్తాయి మార్కెట్ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో పని చేసేందుకు కొంత మంది స్థానిక యువకులను అకారణంగా తీసివేశారని కార్పొరేటర్లు ఆరోపించారు. గత 10 రోజులుగా వాళ్లు ధాన్యం కొనుగోలు కేంద్రంలో పనులు చేస్తుండగా, తాజాగా వారిని తొలగించారని మండిపడుతున్నారు. తమ సిబ్బంది పరిధికి మించి ఉన్నారని, వెళ్లిపోవాలని ముగ్గురికి చెప్పారని, అవసరం లేకపోతే, వారితో ఇన్ని రోజులు ఎందుకు పని చేయించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకు తీసుకున్నారు? ఎందుకు వద్దంటున్నారు? అని చీఱజమీా మేనేజర్ మురళిని నిలదీస్తే, స్థానిక కాంగ్రెస్ నాయకులను అడుక్కోండని చెప్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయన ప్రజల కోసం పని చేస్తున్నారా? రాజకీయ నాయకుల కోసం పని చేస్తున్నారా? అని మండిపడుతున్నారు. మురళీ ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో పాటు కాంగ్రెస్ నాయకులు చెప్పినట్లు నడుచుకుంటున్నారని మండిపడుతున్నారు. ఈయన వ్యవహారంపై చర్యలు తీసుకోవాలంటూ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అటు ఈ ఘటనపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చంద్రశేఖర్ హామీ ఇచ్చారు.

# మద్యం మత్తులో స్నేహితుడి హత్య

పహాడిషరీఫ్, ఏప్రిల్ 6 : డబ్బుల కోసం తరచూ డిమాండ్ చేయడంతోపాటు బెదిరింపులకు పాల్పడుతుండడంతో.. అప్పటికే మద్యం మత్తులో ఉన్న స్నేహితులు కోపంతో కత్తితో స్నేహితుడిని హత్య చేశారు. ఈ ఘటన బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సుధాకర్ వివరాల ప్రకారం.. పోలీస్‌స్టేషన్ పరిధిలోని వాది ఏ సాలెహ్ కాలనీకి చెందిన మహ్మద్ నాసీర్ (22) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తుంటాడు. నసీర్‌కు స్థానికంగా నివసించే దస్తగిరి, ఇలియాస్, సహాన్, నదీన్ స్నేహితులు. నసీర్ తరుచుగా స్నేహితుల వద్ద అవసరాలకు డబ్బులు తీసుకుంటుంటాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి ఆ ఐదుగురు స్నేహితులు మద్యం సేవించారు. అనంతరం నసీర్.. స్నేహితుల వద్ద డబ్బులు డిమాండ్ చేసి.. ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని కత్తితో బెదిరించాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న స్నేహితులు.. డబ్బుల కోసం బెదిరిస్తుండడంతో నసీర్ చేతిలో ఉన్న కత్తిని తీసుకుని అతడిపై దాడి చేశారు. రక్తం మడుగులో ఉన్న నసీర్ తలపై మరోసారి దాడి చేయడంతో ఘటన స్థలంలోనే మృతి చెందాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. అనంతరం ఘటనా స్థలాన్ని ఆదిబట్ల ఏసీపీ ప్రదీప్‌కుమార్‌రెడ్డి సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు

# బడా కంపెనీలే లక్ష్యంగా..!

సైబర్ నేరగాళ్లు సరికొత్త ఎత్తుగడలతో బడా వ్యాపారసంస్థలను నిలువునా ముంచుతున్నా రు. ముఖ్యంగా కంపెనీల సీఈవోలు, సీఎఫ్ఓలు, అకౌంటెంట్లను లక్ష్యంగా చేసుకుని వాట్సాప్ ఇంపర్సనేషన్ ఫ్రాడ్‌కు తెరలేపారని హైదరాబాద్ నగరపోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. తొలుత కంపెనీల అధికారిక ఈమెయిల్స్‌కు హానికరమైన ఫిషింగ్ లింకులు పంపి, మాల్వేర్ ద్వారా కంప్యూటర్లపై పూర్తిస్థాయి రిమోట్ యాక్సెస్‌ను పొందుతారని, ఆ తర్వాత సిస్టమ్‌లో యాక్టివ్‌గా ఉన్న వాట్సాప్ వెబ్ సెషన్లను ఉపయోగించి, సీఈఓ పేరుతో అకౌంటెంట్లకు మెసేజ్ పంపిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా కీలక సూచనలు చేశారు.తెలంగాణ పర్యాటకం కంపెనీలకు సంబంధించిన ఉన్నత వ్యక్తులు 'నేను అత్యవసర సమావేశంలో ఉన్నా ను, ఫోన్ ఎత్తడం వీలుపడదు, ఈ అకౌంట్‌కు వెంటనే కోట్లాది రూపాయలు బదిలీ చేయండి' అని నమ్మబలుకుతూ సంస్థల సొమ్మును కాజేస్తున్నట్లు సీపీ సజ్జనార్ తెలిపారు. ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి కేసులు వెలుగు చూస్తున్న నేపథ్యంలో ప్రతీ కంపెనీ అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు. వాట్సాప్‌లో పై అధి కారుల పేరుతో వచ్చే ఆర్థిక అభ్యర్థనలను గుడ్డిగా నమ్మకూడదని, అకౌంటెంట్లు వెంటనే సదరు అధికారికి నేరుగా ఫోన్ చేసి ధ్రువీకరించాలని కోరారు. ఆఫీసు సిస్టమ్స్‌లో నాణ్యమైన ఫైర్‌వాల్స్, యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్లను ఇన్‌స్టాల్ చేయడంతో పాటు వాట్సాప్ వెబ్ వాడిన ప్రతీసారి తప్పకుండా లాగవుట్ చేయాలని సూచించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే హెల్ప్‌లైన్ నం.1930కి కాల్ చేయాలని సజ్జనార్ తెలిపారు.

# బడంగ్పేట్ సర్కిల్ అవినీతిపై విచారణ చేపట్టాలంటు ప్రభుత్వాన్ని కోరుతాం

**ఈ అంశంపై స్థానిక ఎమ్మెల్యే మౌనం వీడాలి**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ సర్కిల్ లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలంటూ ప్రభుత్వాన్ని కోరుతామని, త్వరలోనే కెల్లార్ ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జి మంత్రి, మున్సిపల్ శాఖ అధికారులకు వినతిపత్రం రూపంలో అందజేస్తామని పీసీసీ కార్యదర్శి కంటెస్టెడ్ ఎమ్మెల్యే యేల్మేటి అమరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బడంగ్పేట్ సర్కిల్లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలంటూ, అవినీతిలో తమ పాత్ర ఉందని తెలిస్తే తమ నుండి రికవరీ చేసుకోవచ్చని అంటూ బిఆర్ఎస్ నాయకులు తెలపడం హర్షణీయమని, గత 20 ఏళ్లుగా వివిధ హోదాలలో కొనసాగిన కార్పొరేటర్లు విచారణకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించడం హస్యాస్పదంగా ఉందని, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తో బిఆర్ఎస్ నాయకులు, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డితో బిజెపి నాయకులు అవినీతి పై విచారణ చేపట్టాలంటు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సూచిస్తూ, గత పాలనలో తీర్మానాలను పట్టించుకోకుండా పనులు చేపట్టారు అంటూ బిఆర్ఎస్ నాయకులు ప్రకటించడం ఏమిటని అప్పుడే ఎందుకు వాకౌట్ చేసి ప్రశ్నించలేదని తెలుపుతూ, వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బిఆర్ఎస్ బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే పద్ధతులు మానుకోవాలని తెలిపారు.



# పారుపల్లిలో బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం

- జెండా ఆవిష్కరించిన బూత్ అధ్యక్షుడు ఏలూరు పవన్ రెడ్డి
- ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామంలో సోమవారం రోజు భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 47వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఎగురవేసిన బూత్ అధ్యక్షులు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి పాల్గొని నూతనంగా బిజెపిలోకి తవిటి జితేందర్ రెడ్డిని కండువా కప్పి ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి 46 సంవత్సరాలు పూర్తి చేసుకొని 47 వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం జరిగింది. భారతీయ జనతా పార్టీ అంత్యోదయ లక్ష్యంతో చిట్ట చివరన పేద వర్గాలకు ఫలాలు అందించాలనే లక్ష్యంతో ఏర్పడి రెండు సీట్ల నుండి నేడు



దేశాన్ని ప్రపంచంలోనే విశ్వ గురువుగా నిలబెట్టే స్థాయికి ఎదిగింది.అనేక సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు అండగా నిలుస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రంలో కూడా కాషాయ జెండా ఎగరేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి,మండల మాజీ ప్రధాన కార్యదర్శి తవిటి రామ్ రెడ్డి,బూత్అధ్యక్షులు ఏలూరు పవన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సెలవుతో సంబంధం లేకుండా చౌటుప్పల్-బొల్లెపల్లి బస్సును రెగ్యులర్ గా నడిపించాలి

- ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడాలి
- సిర్పంగి స్వామి
- సిపిఎం మండల కార్యదర్శి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ప్రభుత్వ సెలవుల పేరుతో ఇతరు రూట్ లకు మళ్ళించకుండా చౌటుప్పల్- బొల్లెపల్లి బస్సును రెగ్యులర్ గా నడిపించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. సోమవారం సంగెం గ్రామంలోని ప్రయాణికులు మరియు గ్రామస్తులు కలిసి బస్సును ప్రతిరోజు నడిపించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ అనేకమంది ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగస్తులు, విద్యార్థులు, భువనగిరి జిల్లా ఆస్పత్రికి మరియు బీబీనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి చౌటుప్పల్ నుండి భువనగిరి వరకు బొల్లెపల్లి మీదుగా అనేక గ్రామాల ప్రయాణికులు ఈ బస్సు పై ఆధారపడి ప్రయాణం చేస్తుంటారని ఈ మార్గం ద్వారా వచ్చే ప్రయాణికులకు ఈ బస్సు మినహా మీగతా సౌకర్యం లేదని వెంటనే అధికారులు వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మునుగోడు నియోజకవర్గం నారాయణపురం, చౌటుప్పల్ మండలాలు, భువనగిరి నియోజకవర్గంలో భాగంగా



ఉన్న వలిగొండ మండలాల నుండి వచ్చే ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడుతుండడంతో రెండునియోజకవర్గాల ఎమ్మెల్యేలు వెంటనే ఆర్టీసీ అధికారులతో చర్చించి ప్రయాణికుల సమస్యల్ని పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంగెం గ్రామ మాజీ సర్పంచ్ తాడూరు యాదగిరి,మాజీ ఎంపీటీసీ పబ్బతి మల్లేశం, వివిధ పార్టీల నాయకులు మంద నరసింహ,భీమనబోయిన జంగయ్య,కీసరి పాండురెడ్డి,పన్నాల యాదిరెడ్డి,చంద్రగిరి నరేందర్,వరికుప్పల సత్తయ్య,మీసాల యాదగిరి,జక్కల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షనే కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత

- సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత
- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య
- మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్

**చౌటుప్పల్, ఏప్రిల్ 06, క్రైమ్ మిర్రర్ :** నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక వరం లాంటిదని, కుటుంబానికి ఎంతగానో ఆర్థికంగా తోడ్పడుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం క్యాంప్ ఆఫీస్లో సోమవారం మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య , మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ లు పాల్గొని వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షనే కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత అని తెలిపారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా చూస్తామని వారు పేర్కొన్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యం చేయించుకోలేని పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి,పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, ఉమామహేశ్వరి సాయిలు, బద్రి గాలయ్య, మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చింతల సాయిలు,మాజీ ఎంపిటిసి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, ఓబిసి అధ్యక్షులు ఆవుల యేసు, ఉడుగు రమేష్,కళ్లెం దయాకర్ రెడ్డి,బండమీద వెంకటేష్,రావుల స్వామి,ఉదరి నరసింహ దొనకొండ కృష్ణ మదన్ గోపాల్, యూసఫ్, కొండూరు ధర్మేందర్ గౌడ్, పర్నె శివారెడ్డి, వీరమల్ల సత్తయ్య, సుర్కంటి చిన్న వెంకటరెడ్డి, ఊదరి యాదయ్య, మారుపాక ప్రభాకర్ గౌడ్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# నేరేడుచర్ల లో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల:** భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నేరేడుచర్ల పార్టీ కార్యాలయంలో పట్టణ,మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ,మండల అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో భారత దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్నదని ప్రస్తుతం అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం లో ప్రపంచం ఇందనం,గ్యాస్,ఇతర నిత్యావసర వస్తువుల విషయం లో సంక్షోభం ఎదుర్కొంటున్నది అని కానీ మోడీ నాయకత్వం లో భారత దేశం ఎలాంటి సంక్షోభం లేకుండా ప్రశాంతంగా ఉన్నది అని ,మోడీ నాయకత్వం లో బీజేపీ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది అని ప్రజలు వాటిని ఉపయోగించుకొని లాభపడాలి అని పిలుపునిచ్చారు.రాబోయే 5 రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు.2028-29 లో జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి ,పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి,కాలం నాగయ్య,జిల్లా నాయకులు ఆకుల జగతయ్య,సీనియర్ నాయకులు ఉరిమల్ల రామూర్తి, కాంపెల్లి.నారాయణ రెడ్డి, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్,నందిపాటి హిందూజా,బస్సా విమల,కృష్ణవేణి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం

**దాచారం గ్రామంలో జెండా ఆవిష్కరించిన చింతల నర్సిరెడ్డి**

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 06:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం దాచారం గ్రామం సోమవారం రోజున భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి మండల సీనియర్ నాయకులు చింతల నర్సిరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి,మోత్కూర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు భీముడి తిరుమల్ రెడ్డి,మోత్కూరు బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షుడు నర్సింగ్, మహేష్,అండెం సుధాకర్ రెడ్డి, చింతల శ్రీకాంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





# తిమ్మాపురం అంగన్వాడీలో అన్నప్రాసన కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం రోజు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ బట్టు వైష్ణవి మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల వయసు పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని అంగన్వాడీలో పూర్వ ప్రాథమిక విద్య భాషాభివృద్ధి సృజనాత్మకత పజిల్స్ ఆర్ట్ కార్నర్ నాటకీకరణ ఆటపాటలతో విద్యను బోధిస్తున్నారని పిల్లల మానసిక శారీరక సాంఘిక అభివృద్ధికి పునాది వేసేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రతినెల పిల్లల బరువు కొలిచి తల్లులకు తగు సలహాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బట్టు వైష్ణవి, ఏఎన్ఎంలు పరకాల మమత, కృష్ణవేణి,ఆశా కార్యకర్త రాచమల్ల రజిత,ఆయా ఎండి నశ్రీన్, పిల్లల తల్లులు,గర్భిణీ స్త్రీలు,చిన్నపిల్లలు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం

- జెండా ఆవిష్కరించిన మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని గ్రామాలు పల్లెర్ల కూరెళ్ళ తుక్కాపురం పారుపల్లి కొరటికల్లు టీరేపాక మోదుబాయి గూడెం ఖప్రాయపల్లి గ్రామాలలో భూత్ అధ్యక్షులు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుమ్మల మురళీధర్ రెడ్డి,సీనియర్ నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ,భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య గౌడ్,యాస వెంకట్ రెడ్డి,పవన్ రెడ్డి,బండారు సాయి కుమార్, వినోద్,మెట్టు కృష్ణారెడ్డి, సంఘపాక రాజమల్లు,బాబ్బూరి వీరస్వామి,లోడి బద్రి,బిజెపి నాయకులు బండి ఉప్పలయ్య, మేడి సాగర్,బూడిది నరసింహ, ఆకుల సత్తయ్య, గజ్జెల్లి మధు, పొడుగు వెంకటేష్,పవన్,సూర్య, అబ్బాస్, శీను,ఎలగందుల స్వామి,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సేవలో 'వరికుప్పల' ఆదర్శం

- గడియ గౌరారంలో తీరనున్న దాహార్తి
- ఎన్నికల్లో ఓడినా.. ప్రజా సేవలో గెలిచిన వివిఆర్.
- సొంత నిధులతో 250 ఫీట్ల బోర్ వెయించిన వెంకట్ రాములు.
- అధికారుల స్పందన కోసం గ్రామస్తుల ఎదురుచూపు



**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):** పదవి ఉన్నా లేకపోయినా, సేవ చేయాలనే సంకల్పం ఉంటే, అసాధ్యం ఏదీ లేదని వివిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్, వరికుప్పల వెంకట్ రాములు మరోసారి నిరూపించారు. రాజకీయాలకు అతీతంగా, మానవత్వమే పరమావధిగా ఆయన సాగిస్తున్న, సేవా యజ్ఞం ఇప్పుడు చింతపల్లి మండలంలో మారుమోగుతోంది. రానున్నది కఠినమైన వేసవి కాలం కావడంతో, చుక్క నీటి కోసం గ్రామస్థులు అల్లాడకూడదనే దూరదృష్టితో, చింతపల్లి మండల పరిధిలోని గడియ గౌరారం, గ్రామ ప్రజల నీటి కష్టాలను తీర్చేందుకు వెంకట్ రాములు నడుం బిగించారు. ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా, తన సొంత నిధులతో సుమారు 250 ఫీట్ల లోతు గల బోర్ వేయించి, గ్రామస్తుల పట్ల తనకున్న నిబద్ధతను చాటుకున్నారు. ఓటమిని వెక్కిరించిన సేవా గుణం మొన్న జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో, స్వల్ప మెజారిటీతో విజయం చేజారినప్పటికీ, ఆయన ఏనాడూ ప్రజలకు దూరం కాలేదు. పదవి అనేది ఒక బాధ్యత మాత్రమే, కానీ సేవ అనేది నా అంతరాత్మ అన్నట్లుగా, ఆయన వ్యవహరిస్తున్న తీరు గడియ గౌరారం ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. స్వార్థ రాజకీయాల యుగంలో, ఓడిపోయినా కుంగిపోకుండా గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్న, వెంకట్ రాములును చూసి ఊరంతా, శభాష్ వరికుప్పల అంటూ కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండటమే నా లక్ష్యమని, వివిఆర్ ఫౌండేషన్ ద్వారా సామాన్యుడి కష్టాన్ని తీర్చడంలో, నాకు లభించే తృప్తి వేల కోట్ల సంపాదనలో కూడా దొరకదని వెంకట్ రాములు అన్నారు. భవిష్యత్తులోనూ గ్రామ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తానని, ఆయన హామీ ఇచ్చారు. తన సొంత సంపాదనతో ప్రజా అవసరాల కోసం, బోర్ వేయిస్తే, దానికి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత అధికారుల మీద లేదా? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఫౌండేషన్ తరపున బోర్ సిద్ధంగా ఉన్నప్పటికీ, అధికారులు స్పందించకపోవడంపై విమర్శిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి మోటార్ బిగించి, పైపులైన్ కనెక్షన్ ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. వేసవి తీవ్రత పెరగకముందే అధికారులు చలించి, ఈ నీటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. మారుమోగుతున్న వివిఆర్ ఫౌండేషన్ సేవలు ఈ గొప్ప కార్యంతో గడియ గౌరారం గ్రామంలోనే, కాకుండా చుట్టుపక్కల గ్రామాలలో కూడా వివిఆర్ ఫౌండేషన్ పేరు మారుమోగుతోంది. విపత్కర పరిస్థితుల్లో ఆపన్నహస్తం అందిస్తూ, అభివృద్ధి పనుల్లో ప్రభుత్వాలకు సవాల్ విసిరేలా, ముందుకు సాగుతున్న వెంకట్ రాములును గ్రామస్తులు కృతజ్ఞతలతో ముంచెత్తుతున్నారు. తాను పుట్టిన ఊరికి సేవ చెయ్యాలనే ఆయన సేవా గుణాన్ని కొనియాడుతున్నారు..

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు శంకుస్థాపన చేసిన

- సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 06(క్రైమ్ మిర్రర్):** మునుగోడు అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సంస్థాన్ నారాయణపురం మండల పుట్టపాక గ్రామంలో ఎస్టి ఎస్సి సబ్ ప్లాన్ కింద 10 లక్షల రూపాయలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొరకు సాంక్షన్ చేయించడం జరిగింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను గ్రామ సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు గ్రామ నాయకులు, కార్యకర్తలు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బీజేపీ 47 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జెండా ఆవిష్కరించిన రాంశెట్టి మనోజ్



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980 వ సంవత్సరంలో ఏప్రిల్ 6 న స్థాపించబడి అంత్యోదయ లక్ష్యంతో ఏకత్మాత మనవవాదం సిద్దాంతంగా పనిచేస్తూ నేడు ప్రపంచంలో అతి పెద్ద పార్టీ గా అవతరించిశీదని భారతదేశాన్ని 12సంవత్సరాలపైగా పరిపాలన చేస్తూ అవినీతి లేని ప్రభుత్వాన్ని నడిపిస్తున్న నరేంద్ర మోడీ నేత్రుత్వంలో బీజేపీ మొదటి అధ్యక్షులు అటల్ బిహారి వాజ్పేయి మరియు అభినవ సర్దార్ లాల్ కృష్ణ అద్వానీ స్ఫూర్తితో అంచేలంచలుగా ఎదిగి నేడు అజేయ శక్తిగా నిలిచిన భారతీయ జనతా పార్టీ దేశంలోనే అత్యధిక రాష్టాలలో అధికారంలో వున్నా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం. ఈ సందర్భంగా మనోజ్ శుభాకాంక్షలు శుభనందనలు తెలియజేసారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయస్ ధ్యేయంగా వికసిత్ భారత్ నిర్మాణంలో భాగమై ప్రతి కార్యకర్త పనిచేయాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, ఉపాధ్యక్షులు అంకరి రాజేందర్, ఓబీసీ మోర్చ ప్రెసిడెంట్ సాగర్ల రవి, వార్డ్ సభ్యులు సోన్నారి శ్యామ్, మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, దాడిగేలా వెంకటేష్, నాగుల సాయి, రాజు,రాకేష్, అర్జున్, లక్కీ, జనసేన నాయకులు అభినష్, రాజేష్, అభిమానులు పాల్గొన్నారు.



# దగ్గర ఉండి మున్సిపల్ కార్మికుతో పని చేపించిన చైర్మన్ బీజన బాలమణి భాస్కర్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పట్టణంలోని మెయిన్ రోడ్డుకి ఇరువైపులా వ్యాపారస్తులకు,పాదాచార్లకు, వాహనదారులకు, ఇబ్బందిగా ఉన్న మట్టి దుమ్మును తొలగించే పనిని దగ్గర ఉండి పని ప్రారంభించి చేయించిన మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్.అలాగే మునిసిపల్ సిబ్బందికి మాస్కులు పంపిణీ చేయడం జరిగింది. చాలా రోజులుగా పరిష్కారం లేకుండా ఉన్న సమస్యను తీర్చిన చైర్ పర్సన్ మరియు పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపిన ఆలేరు మున్సిపాలిటీ ప్రజలు.

# సర్ప సంరక్షణలో సాటిలేని ధీరుడు.. ఆపదలో అభయమిచ్చే లోయపల్లి హనుమంతు.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా మంచాల మండలం, లోయపల్లి గ్రామానికి చెందిన అక్కిడి హనుమంతు ప్రకృతి ప్రేమికుడిగా, నిస్వార్థ సేవకుడిగా ఆ ప్రాంత ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేస్తున్నారు. సాధారణంగా పాము కనిపిస్తేనే ఒళ్లు గగుర్పొడిచి, భయంతో ప్రాణ రక్షణ కోసం వాటిని హతమార్చే వారు అధికంగా ఉన్న ఈ రోజుల్లో, హనుమంతు మాత్రం వాటిని ప్రాణప్రదంగా కాపాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడుతున్నారు. జనావాసాల్లోకి, గృహాల్లోకి పొరపాటున ప్రవేశించే అత్యంత ప్రమాదకరమైన, నాగుపాములను సైతం తన ప్రాణాలకు తెగించి, అపరిమితమైన చాకచక్యంతో ఎటువంటి గాయాలు కాకుండా పట్టుకోవడంలో ఆయన దిట్ట. పట్టుకున్న సర్పాలను సురక్షితంగా సమీపంలోని, అటవీ ప్రాంతాల్లో విడిచిపెడుతూ అటు మూగజీవాలకు పునర్జన్మను, ఇటు గ్రామస్థులకు ప్రాణరక్షణను కల్పిస్తున్నారు. కేవలం సర్పాలను పట్టడమే కాకుండా, పురాతన నాటు వైద్యంలో ప్రావీణ్యం సంపాదించిన హనుమంతు, ఆపదలో ఉన్న వారికి పైసా ఖర్చు లేకుండా, నిస్వార్థంగా సేవలు అందిస్తూ మన్ననలు పొందుతున్నారు. తాజాగా మర్రిగూడ పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రత్యక్షమైన భారీ నాగుపామును, ఆయన అత్యంత సాహసోపేతంగా బంధించి, సురక్షిత ప్రాంతానికి తరలించి, స్థానికులను అబ్బురపరిచారు. ఏ సమయంలోనైనా, ఏ కష్టంలోనైనా పిలవగానే పలికే ఆపద్బాంధవుడిగా పేరుగాంచిన హనుమంతు సేవలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి.



# చౌటుప్పల్ లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బీజేపీ మున్సిపల్ శాఖ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్

**చౌటుప్పల్,ఏప్రిల్ 06,క్రైమ్ మిర్రర్ :** భారతీయ జనతా పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక పట్టణ కేంద్రంలోని భాజపా కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ పతాకంను ఎగురవేసి భాజపా నాయకులు ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పార్టీ స్థాపించి 46 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి భాజపా నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి ఎదగడం గర్వకారణం అని తెలిపారు. త్వరలో రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య, సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి,మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, దిండు భాస్కర్,2వ వార్డ్ కౌన్సిలర్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య, 6 వ వార్డు కౌన్సిలర్ ఆలే శ్రీలత చిరంజీవి, 18వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బుడ్డ సురేష్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కాసుల వెంకటేశం గౌడ్,ఉడుగు వెంకటేశం గౌడ్, కడారి ఐలయ్య యాదవ్, గోషిక పురుషోత్తం, వరగంటి భాను ప్రకాష్, వంగాల రాము,గుండెబోయిన వేణు, బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్, ఇటికాల దామోదర్ రెడ్డి,మార్గం స్వామి, కాసోజు కనకాచారి, గోషిక ధనుంజయ, గోశిక భావన ఋషి, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# మోటాపురంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తుంబూరి దయాకర్ రెడ్డి

- దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని తగిన మద్దతు ధరను పొందాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి అన్నారు. సోమవారం నెలకొండపల్లి మండలంలోని మోటాపురం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోరిక మేరకు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నకు తగిన మద్దతు ధర లభిస్తుందని దళారులకు అమ్మితే రైతులు నష్టపోతారని ఆయన అన్నారు. రాష్ట్రంలో రైతు ప్రభుత్వం కొనసాగుతుందని ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, నెల్లూరి భద్రయ్య, దండా పుల్లయ్య, మామిడి వెంకన్న, వేగినాటి లక్ష్మీనరసయ్య, నంబూరు రామారావు, గుడిమళ్ల మధు, బొలినేని వెంకటేశ్వర్లు, సర్పంచ్ లు ఏలూరి రామారావు, కట్టెకోల నాగార్జున, బట్టపోతుల నాగమణి, సీపీఐ నాయకులు భాగం హేమంతరావు కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# 18 వ వార్డులో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, ఏప్రిల్ 06, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ లో బీజేపీ పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను 18 వ వార్డులో బూత్ అధ్యక్షులు కాసోజు కనకాచారి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. 46 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ పార్టీ కార్యవర్గ సభ్యులు దూడల బిక్షంగౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు శంకర్, మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్, 18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్ లు పాల్గొని బిజెపి పార్టీ సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ ఉపాధ్యక్షులు వంగాల రమాకాంత్ గౌడ్, బూత్ కమిటీ సభ్యులు కంచర్ల వెంకట్ రెడ్డి, కాసోజు మహాలింగం, కాసోజు గోపి, కాసోజు శేఖర్, పస్తం వెంకటేష్, కాసోజు శ్రావణ్, బలగోని నాగరాజు, రోహిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ స్టేట్ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా గడ్డమీది చంద్రయ్య గౌడ్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 06:** తెలంగాణ స్టేట్ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షునిగా గడ్డమీద చంద్రయ్య గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వ్యవస్థాపకులు శిఖలం బట్ల యాదగిరి రాష్ట్ర అధ్యక్షులు నరాల రుక్మారావు మాట్లాడుతూ తెలంగాణ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులందరూ సంస్థ బలోపేతంతో పాటు అన్ని వర్గాల వివాహ పరిచయ వేడుకలు సమర్ధవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా సమన్వయంతో మీడియేటర్ లందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె జంగయ్య గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుణగంటి రాము గౌడ్ మహిళా ఉపాధ్యక్షురాలు జక్కుల లలిత ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ఈసం యాదగిరి మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఈసం శారద ముత్యాల శివశంకర్ మోత్కూరి శ్రీరాములు యాదగిరి నిడిగొండ కిష్టయ్య గౌడ్ గోరయ్య పుష్పమ్మ ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.ద

# ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో అంగడి వ్యాపారులకు రహదారి బుక్‌ల పంపిణీ చేసిన సర్పంచ్

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 06:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని అంగడిని కైవసం చేసుకున్న వ్యాపారులకు సోమవారం రోజు అంగడి క్రయవిక్రయాలకు సంబంధించిన రహదారి బుక్‌లను సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్,వార్డ్ సభ్యులు లోడి శ్రీను,గడ్డం సతీష్,బీజేపీ జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు సోలుపురం అరుణ,నాగం శేఖర్ రెడ్డి,పొన్నగని సూర్యప్రకాశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. అంగడి వ్యాపారులు సక్రమంగా క్రయవిక్రయాలు నిర్వహిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని నాయకులు సూచించారు.




# ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులను కష్టాలు పెడుతు, పనికి దూరం చేస్తున్న ఈ - కేవైసీ ని రద్దు చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్**



**బీబీనగర్, ఏప్రిల్ 06(క్రైమ్ మిర్రర్):** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులను కష్టాలు పెడుతు ఉపాధి పనికి దూరం చేస్తున్న ఈ - కేవైసీ ని రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సోమవారం బీబీనగర్ మండల పరిధిలోని అన్నంపట్ల గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న తర్వాత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం గ్రామీణ పేదలకు రెండు పూటల బువ్వ పెడుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబి - జి రామ్ జి చట్టాన్ని తేవడం చాలా దారుణమని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఎర్రటి ఎండలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు 200 నుండి 250 రూపాయల దాటడం లేదని దీనితో తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకుంటారని ప్రశ్నించారు. పని ప్రదేశంలో తాగడానికి నీళ్లు లేక, మెడికల్ కిట్టు లేక, నీడ లేక కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించి, పని పరికరాలు ఇచ్చి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని కోరారు. సంవత్సరానికి 200 రోజుల పనిదినాలు కల్పించి, ప్రమాద బీమా సౌకర్యం కూడా ఇవ్వాలని నర్సింహ్మా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బీబీనగర్ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ డి.సప్న , కార్మికులు కడమంచి లక్ష్మి , కడారి పావని , బోక్క సులోచన , పాక అయిలయ్య , మల్లమ్మ , ఎర్పుల గంగమ్మ , నీరుడు ప్రమీల , పద్మ , చాట్ల హేమలత , సుజాత , నవనీత, కందాడి లలిత, పల్లె బాలమణి , మట్ట భాగ్యమ్మ , మర్రి పద్మ , బద్దల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ ఆలయ పునర్నిర్మాణానికి అంకురార్పణ

- **శంకుస్థాపన చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి**
- **కైకొండాయిగూడెంలో ఆధ్యాత్మిక కోలాహలం**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం నగరం ఒకటో డివిజన్ కైకొండాయిగూడెంలో వెలిసిన ముత్యాలమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ పనులకు సోమవారం ఘనంగా శ్రీకారం చుట్టారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ప్రముఖ వేద పండితుడు బాదంపూడి రామలింగేశ్వర శర్మ పర్యవేక్షణలో గణపతి పూజ, పుణ్యాహవాచనం తదితర క్రతువులను వేద మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణం నిర్విఘ్నంగా పూర్తి కావాలని, ఈ ప్రాంత ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పురోహితులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగటి శ్రీను, నాగటి ఉపేందర్, తుళ్లూరి మాధవరావు - కోటేశ్వరి దంపతులు, మద్దినేని ప్రసాద్, ఆళ్ల రమేష్, గద్దల నాగేశ్వరరావు, గద్దల చిన్నప్ప, తుళ్లూరి కృష్ణయ్య, కొల్లు వెంకటేశ్వర్లు, పందుల తిరుపతిరావు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాద వితరణ జరిగింది.

# చిల్లాక్స్ కేఫ్ హుక్కా సెంటర్ పై దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నాము

**వనస్థలిపురం ఇన్స్పెక్టర్ రవిబాబు.**




**ఎల్బీనగర్ ఏప్రిల్ 6, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆగమయ్య నగర్ లో సుబ్బయ్య గారి హోటల్ ప్రక్కన చిల్లక్స్ కేఫ్ హుక్కా సెంటర్ పై పక్కా సమాచారంతో వనస్థలిపురం ఇన్స్పెక్టర్ రవిబాబు ఆధ్వర్యంలో రైడ్ చేసి చట్ట విరుద్ధంగా హుక్కా సేవిస్తున్న గోకు నరహరి, లింకపోతుల సాయికుమార్, దేవసాని మల్లేష్, ఆకాష్ గుప్తా, ఎనుముల రాజు అనే ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసాము అని రవిబాబు అన్నారు. హుక్కా సెంటర్ యజమాని చరణ్ మరియు అక్కడ పనిచేస్తున్న మహమ్మద్ అబ్బ సాయిల్ ను హుక్కాసెంటర్ లో ఉన్న వస్తువులను సీజ్ చేసాము అని విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చాము అని రవిబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుక్క సెంటర్లను నడపడం సేవించడం నిషేధం అని హుక్కా కేఫ్లను ఎవరూ నడిపించవద్దని అన్నారు.

# నిబద్ధత గల మార్కిస్ట్ యర్రా శ్రీకాంత్ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేద్దాం



- సిపిఐ ఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఊసరవెల్లి .. పోతినేని సుదర్శన్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు
- శ్రీకాంత్ కార్మిక పక్ష పాతి
- ఎం.సాయిబాబా సిపిఐ ఎం ఆలిండియా కమిటీ సభ్యులు
- నిరంతరం పోరాటయోధుడు
- యర్రా శ్రీకాంత్ నున్న నాగేశ్వరరావు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి.

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** యర్రా శ్రీకాంత్ మొదటి వర్ధంతి సందర్భంగా మార్కెట్ నుంచి బోస్ సెంటర్ వరుకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆయన విగ్రహానికి పూలదండాలు వేసి ఘనంగా నివాళులర్పించారు అమరజీవి యర్రా శ్రీకాంత్ వర్ధంతి సభ సోమవారం స్ధానిక బోస్ సెంటర్ లో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం అద్యక్షతన జరిగింది. ఈ సభకు తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథిగాహాజరై మాట్లాడుతూ పార్టీ తనకు అప్పగించిన పనిని ఎన్ని ఆటు పోట్లు వచ్చినా దానిని పూర్తి చేసేవరకు విశ్రామించని మార్కిస్టు యర్రా శ్రీకాంత్. గతంలో త్రీ టౌన్ ప్రాంతం నుండి మార్కెట్ తరల కుండా ఇక్కడే వుండేలా పోరాడి విజయం సాధించిన వ్యక్తి శ్రీకాంత్ అని అన్నారు.నేను జిల్లా కార్యదర్శి గా పని చేసిన కాలంలో శ్రీకాంత్ పోరాట పటిమ ను దగ్గర వుండి చూసానన్నారు ఖమ్మం నగరం లో పార్టీ ఆదేశాల మేరకు జరిగిన ఇళ్ళ స్థలాల పోరాటంలో శ్రీకాంత్ ముందుండే వారన్నారు.ఖమ్మం నగరంలో కార్మిక రంగం బలోపేతం కోసం ఆయన చేసిన కృషి మాటలతో చెప్ప లేమన్నారు.అదేవిధంగా పార్టీ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర,నిరాహార దీక్షలతో పాటు జైలు జీవితం కూడా గడిపిన పోరాట యోధుడు అని కొనియాడారు. నేడు జాతీయంగా అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలలో సిపిఎం పార్టీ స్పష్టమైన వైఖరితో పోరాటాలు చేస్తుందని ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దురాక్రమ దాడులు కొనసాగిస్తుందని చమురు పై ఆదిపత్యం కోసం యుద్ధాలు చేస్తుందని దానిలో భాగమే అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై దాడి చేస్తున్నాయి వందలాదిమంది ప్రజల ప్రాణాలను బలి తీస్తున్నాయి ట్రంపు ఆదేశాలకు కీలుబొమ్మగా ప్రధాని మోడీ ఉన్నాడు అని తమ్మినేని అన్నారు ప్రధాని మోడీ తప్పుడు విధానాల ఫలితంగా దేశం ఆర్థిక సంక్షోభంలోకి పోతుందని రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారని మోడీ తప్పుడు విధానాలు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటంలో భాగస్వామ్యం కావటమే కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ కు ఇచ్చే నిజమైన నివాళులు అని అన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ ఐదు దశాబ్దాల పాటు కమ్యూనిస్టు ఉద్యమంలో పేద ప్రజల కోసం వారి సమస్యలు పరిష్కారం కోసం విద్యార్థి దశ నుండి ఉద్యమాలు నిర్వహించిన వ్యక్తిని మంచి కమ్యూనిస్టు అంటే ఎర్ర శ్రీకాంత్ అని అన్నారు నేడు కమ్యూనిస్టులపై అనేకమంది దుష్ప్రచారం చేస్తున్నారని కమ్యూనిస్టులు అంటే నాకెంతో గౌరవం కమ్యూనిస్టు పోరాటాలు స్ఫూర్తిదాయకమని పేద ప్రజలు కష్టజీవుల పక్షాన ఉంటారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళలో జరుగుతున్న ఎన్నికల ప్రచారం కోసం వెళ్లి అక్కడ ప్రభుత్వం కొనసాగిస్తున్న వామపక్ష ప్రభుత్వం పై ముఖ్యమంత్రి పిన్నరై విజయను పై చౌకబారు విమర్శలు చేస్తూ ఊసరవెల్లి లాగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మారారని విజయను కు ఓటు వేస్తే మోడీకి ఓటు వేసినట్లు అని దుష్ప్రచారం చేయటం దారుణం నేడు దేశంలో మతోన్మాదం పెరగడానికి ప్రధాన కారణం కాంగ్రెస్ బాబ్రీ మసీద్ కూల్చివేత నుండి నేటి వరకు కాంగ్రెస్ బిజెపి కి బీ టింగా వ్యవహరించడమే మతోన్మాదం పెరగటానికి కారణం ఇలా ఉంచుకొని సిపిఎం పై



విమర్శలు చేయటం రేవంత్ రెడ్డికి సరైనది కాదని అన్నారు మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కార్పోరేట్ ప్రైవేటుగా వ్యతిరేకంగా కార్మిక వర్గ పోరాటాలు మరింత బలోపేతం చేయటమే కామ్రేడ్ శ్రీకాంత్ కి ఇచ్చే ఘనమైన నివాళులు అన్నారు. కార్మిక పక్ష పాతి: ఎం.సాయిబాబా,సిపిఐ ఎం ఆలిండియా కమిటీ సభ్యులు తాను నమ్మిన సిద్ధాంతం లో భాగంగా కార్మిక పక్షపాతి గా చివరి వరకు నిలిచిన వ్యక్తి శ్రీకాంత్ అని సిపిఐ(ఎం)ఆలిండియా కమిటీ సభ్యులు యం సాయి బాబా అన్నారు.ఖమ్మం నగరంలో కార్మికొద్యమాన్ని బలోపేతం చేసిన వ్యక్తి అని అన్నారు.మార్కెట్ ఎఫ్ సి ఐ కిరాణం ఇలా పలు రంగాల కార్మికుల సమస్యల పరిష్కారానికి,వారి కూలీ రేట్ల పెంపు విషయం లో రాజీ లేని పోరాటం చేసిన వ్యక్తి శ్రీకాంత్ అని పేర్కొన్నారు.అటువంటి శ్రీకాంత్ భౌతికంగా మన మధ్య లేక పోయినా కార్మికుల ఉద్యమాల్లో ఆయన పేరు తప్పకుండా వినిపిస్తుందని అన్నారు ప్రస్తుత కార్మికులు ఆయన స్ఫూర్తి తో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగరం సీఐటీయూ నాయకుడిగా అనేక కార్మికుల సమస్యలపై పోరాడి యాజమాన్యాలను ఒప్పించి విజయం సాధించిన వ్యక్తి ముఖ్యంగా ప్రతిసారి కూలీ రేట్లు పెంపు విషయంలో కార్మికులకు యాజమాన్యాలకు వారధి లా పని చేసి రేట్లు పెంచేలా కృషి చేశారని తెలిపారు.ప్రజలకు సేవ చేసేందుకు పార్టీ కార్పొరేటర్లు ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండాలని కోరుకునే వారని ఆ దిశగా ప్రతీ నాయకుడు కార్యకర్త కృషి చేయాలనీ పిలుపు నిచ్చారు.ఆయన మరణం పార్టీ కి తీరనిలోటన్నారు.పార్టీ శ్రేణులు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అమరజీవి శ్రీకాంత్ నిత్య విద్యార్థి అని,ప్రతీ నిత్యం పార్టీ సాహిత్యాన్ని చదివేవారన్నారు.తద్వారా పార్టీ అప్పగించిన పనిని చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారన్నారు.అటువంటి వ్యక్తిని,క్రమశిక్షణ కలిగిన వ్యక్తిని కోల్పోవడం పార్టీ కి ఆయన కుటుంబానికి తీరని లోటని శ్రీకాంత్ కోరుకున్న విధంగా కార్పోరేషన్ లో పార్టీ ప్రాబల్యం వుండేలా శ్రేణులు పనిచేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుబండి రమేష్ బుగ్గ వీటి చర్ల సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావుజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు బొంతు రాంబాబు భూక్యా వీరభద్రం మదుపల్లి గోపాల్ రావు బండి పద్మ జిల్లా కమిటీ సభ్యులు జబ్బార్ మీరా తిరుపతి రావు నవీన్ రెడ్డి భూక్యా శ్రీనివాసరావు వజినేపల్లి ఆయన శ్రీనివాసరావు బోడ పట్ల సుదర్శన్ ఎస్. కె నాగుల మీరా బత్తిని ఉపేందర్ రాజు వజనేపల్లి శ్రీనివాసరావు బండారు యాకయ్య బండారు రమేష్ షేక్ బషీరుద్దీన్ సైదులు ఎర్ర రమేష్ ఎర్ర గోపి ఎల్లంపల్లి వెంకట్రావు బండి పద్మ పత్తిపాక నాగ సులోచన రంజిత్ ఎస్ కే సైదులు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేముల సదానంద్ తదితరులు పాల్గొన్నారు



## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఇటీవల చిట్యాల పట్టణ కేంద్రశీ 9 వార్డ్ కి చెందిన మునుగోటి వెంకన్న మరణించిన సందర్బంగా వారి తోటి చిట్యాల జడ్పిటిసి పాఠశాల లో చదువుకున్న 2006-2007 లో 10 వ తరగతి చదువు కున్న మిత్రులు అందరు కలిసి 1,23,000 (అక్షరల ఒక లక్ష ఇరువై మూడు వేల రూపాయలు వసూలు చేసి డబ్బులు ను చిట్యాల పోస్ట్ ఆఫీస్ లో వెంకన్న కూతురు రేణుకు పేరు మీద ప్రధాన మంత్రి సుకన్య యోజన పథకం కింద డిపాజిట్ చేసిన పేపర్ ని వాళ్ల కుటుంబం సభ్యులకు అందచేయడం జరిగింది. రాబోయే కాలశీలో వారి కుటుంబ సభ్యులకు మేము వీలు ఉన్నంత సహాయం చేస్తాము అని కుటుంబ సభ్యులకు క హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో గుండాల నరేష్ గౌడ్ ,దమ్మల నరేందర్ రెడ్డి ,చిన్నపాక నాగరాజు, జిట్టా శేఖర్ కూరాకుల యాదగిరి పాల్గొన్నారు.

## బడుగు సైదులు ను పరమార్శించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**చౌటుప్పల్, ఏప్రిల్ 6, క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకులాల విద్యాసంస్థల కార్యదర్శి బడుగు సైదులు తండ్రి బడుగు యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొన్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సోమవారం చౌటుప్పల్ లోని వారి నివాసానికి వెళ్లి స్వర్గీయ బడుగు యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మాజీ జెడ్పిటిసి బడుగు లక్ష్మయ్య, బడుగు శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, టంగుటూరి రాములు, కొండూరు వెంకటేష్, బత్తుల సుధాకర్, దాసరి మనోహర్, కొత్త వెంకటేష్ తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు...



**చందానగర్ క్రైమ్ మిర్రర్ :** వేసవి తాపంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ అన్నారు. సోమవారం చందానగర్ లోని పీజేఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన ముఖ్య అతిథిగా హాజరై హోప్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణంలో ప్రజలు అధిక మొత్తంలో మంచి నీళ్ళు తాగాలన్నారు. వేసవిలో మంచినీళ్ళు అందుబాటులో ఉండేలా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు రెడ్డి ప్రవీణ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్, శాంతి భూషణ్ రెడ్డి,మారం వెంకట్, శంకర్ ముదిరాజ్, మారం ప్రసాద్, శ్రీనులతో పాటు పీజేఆర్ స్టేడియం వాకర్స్ తదిరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులు ఏప్రిల్ 18న ఛలో హైదరాబాద్ జయప్రదం చేయండి

**డాక్టర్ శీలం పాపారావు ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారుకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ శీలం పాపారావు డిమాండ్ చేశారు . ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ శీలం పాపారావు కు ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా కార్యాలయంలో జిల్లా కన్వీనర్ డాక్టర్ పాలకుర్తి కృష్ణ , మీడియా కన్వీనర్ మంద వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో మలిదశ ఉద్యమంలో ఉద్యమ కారులే కీలకమని రాష్ట్ర సాధన కోసం అనేక కేసులు ఎదుర్కొని కేసుల పాలై జైలు జీవితాలు గడిపిన ఉద్యమ కారుల పోరాట ఫలితంగా వచ్చిన తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ కారులను విస్మరించడంతో గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు . గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తోందన్నారు . ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు . ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 18న తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యమ కారులు ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని ఉద్యమ కారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమ కారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ తెలంగాణ ఉద్యమ కారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పగడాల నరేందర్,శింగు, మొగిలి నాగేశ్వరరావు, కొమ్ము ఉపేందర్, నాగసాయి,బట్టు నాగేందర్, నర్సింహారావు,ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరివి ధనలక్ష్మి ,కొమ్ము లక్ష్మి , పసుపులేటి సోవమ్మ , నిమ్మతోట రోజా, బొద్దు గ్లోరీ, దురిసెట్టి స్వప్న తదితరులు పాల్గొన్నారు .

# రోడ్డు విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**



**చౌటుప్పల్, ఏప్రిల్ 06, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీలో రోడ్డు పనులు నత్తనడకన నడుస్తుండడం వల్ల చౌటుప్పల్ వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని నేషనల్ హైవే రోడ్డు విస్తరణ ఫ్లై ఓవర్ పనులను స్థానిక సిపిఐ నాయకులతో కలిసి బస్టాండ్ ముందు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఫోన్లో మాట్లాడి పనులు త్వరగా అయ్యేవిధంగా చూడాలని కోరారు. రోడ్డు పనులు జాప్యం కావడం వల్ల ప్రయాణికులు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అదేవిధంగా మున్సిపాలిటీలోని వ్యాపారస్తులు ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ రోడ్డు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పూర్తిచేసే విధంగా మాట్లాడుతానన్నారు.వారి వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడత రామలింగం, కొందూరు వెంకటేష్, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్,దాసరి మనోహర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో లారీ ఓనర్లకు, డ్రైవర్లకు ఉచిత ఆరోగ్య శిబిరం



**కోదాడ ఏప్రిల్ 06( క్రైమ్ మిర్రర్ ):** శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ 50 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకొని, తమ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ రవాణా వాహన రంగంలో ఉన్న లారీ యాజమాన్యాలు, డ్రైవర్ల శ్రేయస్సు కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. సోమవారం కోదాడ లారీ ఓనర్స్ అసోసియేషన్‌లో నిర్వహించిన శ్రీ 'ఆరంభం వెహికల్ లోన్స్'(ఢిల్లీ నుండి దిండిగల్) కార్యక్రమంలో భాగంగా భారీ ఉచిత ఆరోగ్య పరీక్షలు, ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో లారీ డ్రైవర్లు, యాజమాన్యాలు హాజరై సేవలు పొందారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని, డ్రైవర్లు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే ఆయుష్మాన్ భారత్ కార్డులు, శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ అందిస్తున్న వివిధ రుణ పథకాలు, బీమా సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు డ్రైవర్లకు అవసరమైన సలహాలు అందిస్తూ, సంస్థ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ హమ్జా హాలీ, జోనల్ బిజినెస్ హెడ్ మహిపాల్ రెడ్డి, స్టేట్ హెడ్ ప్రదీప్, రీజనల్ మేనేజర్ రామారావు, బ్రాంచ్ మేనేజర్లు శ్రీనివాస్, శ్రవణ్, శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పాలకీడులో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాలకీడు మండలం కేంద్రంలో పార్టీ అధ్యక్షుడు రామావత్ నరి నాయక్ ,మండల ఇన్చార్జి కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ , పార్టీ నాయకులు, అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశసేవయే ధ్యేయంగా భారతదేశ జాతి గౌరవాన్ని కాపాడే సంకల్పంతో ఎందరో మహనీయులను దేశానికి అందించిన ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అని వారు కొనియాడారు. అటల్ బిహారి వాజపేయి స్ఫూర్తితో నరేంద్ర మోదీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, దేశ అభివృద్ధిలో భారతీయ జనతా పార్టీ కీలకపాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయభాస్కర్ రెడ్డి, మాజీ కార్యవర్గ సభ్యులు కొత్తూరు వెంకటేశ్వర్లు ,మండల సీనియర్ బిజెపి నాయకులు కాటూరి శేషగిరిరావు ,మండల ప్రధాన కార్యదర్శి మంద చిన్న లాజర్, పాలక వీడు గ్రామ 3వ వార్డు నెంబరు కొండా శ్రీను ,మండల పార్టీ కార్యదర్శి మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత పై దృష్టి..!!

**డాక్టర్ కళ్యాణి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ఆదేశానుసారంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి మహాదేవపూర్ మండల పరిధిలోని అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ కళ్యాణి ఆధ్వర్యంలో ఆహార భద్రత పై దృష్టి కార్యక్రమంలో అంబట్ పల్లి గ్రామంలోని మల్లికార్జున ఫాస్ట్ ఫుడ్ సెంటర్ (హోటల్) మరియు మిర్చి బజ్జి సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసి వంట గదిని మరియు పరసరా ప్రాంతాలను ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించి, పరిశుభ్రమైన ఆహారం అందించాలి, ఆహార నిల్వలు చేయకూడదు, నాణ్యమైన నూనెలు వాడాలి, వాడిన నూనెలను మళ్ళీ వాడకూడదు, ఆహార పదార్థాల మూతలు సరిగా పెట్టాలి. ఎలాంటి నాణ్యత లోపించిన డైయేరియా, టైఫాయిడ్, క్యాన్సర్ లాంటి రోగాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి, అందువలన పరిశుభ్రమైన నాణ్యమైన ఆహారంను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సోనాజీ, సత్య నారాయణ, కిషోర్ లు పాల్గొన్నారు.

